రైతు బలం... దేశం బలం

# ఆదిత్య

వ్యవసాయ పత్రిక

( టీ మీడియా అనుబంధం )

తెలుగు రాష్ట్రాల రైతన్నల కోసం... రైతన్నల గొంతుక

- సంపుటి : 01
- సంచిక : 01
- తేదీ : 05-09-2026 శనివారం
- పేజీలు : 08

ప్రతి రైతుకూ... ప్రతి పంటకూ... మా ఆదిత్య





# రొయ్యలపై 5.53% యాంటీ డంపింగ్ డ్యూటీ

## ఏపీ ఎగుమతిదారులపై రూ. 1000 కోట్ల భారం

- 2024-25కు 5.53% ఏడీడీ
- మొత్తంగా 21.30% పన్నులు
- ఏపీకి భారీ నష్టం
- రూ. 1000 కోట్ల అదనపు భారం
- ఈక్వెడార్‌కు తక్కువ పన్నులు
- వ్యాపారుల్లో ఆందోళన




### పన్నుల తేడా ఇలా..

| వివరం | భారత్ (%) | ఈక్వెడార్ (%) |
|---|---|---|
| టారిఫ్ | 10.00 | 10.00 |
| యాంటీ డంపింగ్ డ్యూటీ | 5.53 | – |
| సీవీడీ | 5.77 | 3.78 |
| మొత్తం పన్ను | 21.30 | 13.78 |

భారత్ పన్ను భారం ఈక్వెడార్ కంటే 7.52% ఎక్కువ

### ఆక్వా రంగంపై అమెరికా మరో పిడుగు

2024-25 సంవత్సరానికి 5.53 శాతం యాంటీ డంపింగ్ డ్యూటీ విధించింది. దీంతో ఎగుమతిదారులపై వెయ్యి కోట్ల మేర భారం పడనుంది. ట్రంప్ అధికారంలోకి రాగానే సుంకాల మోత ప్రారంభమైంది. ప్రతీకార సుంకాల పేరుతో రొయ్యల ఎగుమతి వ్యాపారులను బెంబేలెత్తించారు. తర్వాత తాత్కాలిక ఉపశమనం లభించినా ఇతర సుంకాలతో బాదేస్తున్నారు. 10% టారిఫ్, 5.77% కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ, 2024-25కు 5.53% ఏడీడీ కలిపి మొత్తం 21.30% పన్నుల రూపంలో చెల్లించాల్సి వస్తోంది.

### ఆంధ్రప్రదేశ్ వాటా అధికం

భారత్ నుంచి అమెరికాకు ఎగుమతవుతున్న రొయ్యల్లో ఏపీ వాటా ఎక్కువ. ఏటా సుమారు రూ.19,000 నుంచి 20,000 కోట్లు ఎగుమతులు జరుగుతాయి.
2023-24కు 3.76%గా ఉన్న ఏడీడీ ఇప్పుడు 5.53%కు పెరిగింది. దీని వల్ల వ్యాపారులపై సుమారు రూ.1,000 కోట్ల భారం పడుతుంది. గతంలో 550 కోట్ల అదనపు భారం ఇప్పటికే చెల్లించారు: ప్రస్తుతం ఒక్క ఏడాదిలోనే మొత్తం రూ.1,550 కోట్ల వరకు భారం భరించాల్సి వస్తోందని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

### ఈక్వెడార్ నుండి రొయ్యలు

ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత బ్యాంకు గ్యారెంటీలు కూడా భారీగా పెంచేశారు. ఏపీ వ్యాపారులు ఇచ్చిన గ్యారెంటీలు సుమారు రూ.2,000 కోట్ల వరకు ఉంటాయని అంచనా.
రొయ్యల రవాణా ఖర్చులు జూన్ వరకు కంటయినర్‌కు $4,500 ఉండగా, జులై నుంచి $9,000కు పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు.
అదే సమయంలో ఈక్వెడార్ నుంచి అమెరికాకు రవాణా వ్యయం కేవలం $2,000 మాత్రమే. వారిపై పన్నులు తక్కువగా ఉండడంతో అక్కడి రొయ్యల ఎగుమతులు భారీగా పెరిగాయి.

### సీవీడీ రూపంలో 5.77%

భారత్, ఈక్వెడార్ నుంచి 10% టారిఫ్ వసూలు చేస్తోంది. భారత్‌పై 5.53% యాంటీ డంపింగ్ డ్యూటీ, 5.77% సీవీడీ వసూలు చేస్తుండగా, ఈక్వెడార్ నుంచి కేవలం 3.78% మాత్రమే వసూలు చేస్తోంది. మొత్తంగా భారత 21.30% పన్నులు చెల్లించాల్సి వస్తోంది.
ఈక్వెడార్ నుంచి కేవలం 13.78% మాత్రమే పన్నులు. ఈ పరిస్థితుల్లో అమెరికా మార్కెట్లో భారత రొయ్యల ఎగుమతులు పోటీ పడటం మరింత కష్టమవుతోందని ఎగుమతిదారులు చెబుతున్నారు.

## ఆవకాడో సాగుతో లాభాలు గడిస్తున్న యువరైతు



- రాయలసీమలో అవకాడో సాగు
- 2 ఎకరాల్లో 300 మొక్కలు
- ఎకరాకు 5 టన్నుల దిగుబడి
- కిలోకు రూ.100 ధర
- ప్రధానమంత్రి మోదీతో ప్రశంసలు

ఆరోగ్యానికి మేలు చేసే అవకాడో.. రైతులకు లాభాలు!

కడప జిల్లా వెలిదండ్ల గ్రామానికి చెందిన కర్ణ వరదారెడ్డి, పరివవ నుంబటరవ పమ్మ వెభదను ష్ముత బవోరు తద్బ వరాల్ప అంవకారంమలన పదన్న త్మగ్రపవటో! అరటి, టమోటా అరర్త నుంట దూర్త నల్గొంటర్గం పోధి తొదవ అత్మరోయ. అదరం తర్బలో వాడువాదుంవ వ్రర్మత్రియనంతో త్రాత్రం. తబుబున్నారో తథిబావంది పిద్దాశవ. హార తొవదు బారుదవ వంరం. రదు పాదవల్లలవ పింద్రుకన్న కర్ణాటకలోని కూర్గ్ నుంచి 300 నాణ్యమైన మొక్కలు తెప్పించి, రెండెకరాల్లో నాటారు. ఎకరాకు 110 మొక్కల చొప్పున. బిందు సేద్యం, సేంద్రియ ఎరువులతో సాగు చేశారు. నాలుగేళ్ల తర్వాత ఎకరాకు 5 టన్నుల దిగుబడి వచ్చింది. ఇంకా దిగుబడులు ఉన్నాయి. ప్రస్తుతం కిలో అవకాడోను రూ.100కు విక్రయిస్తున్నారు. వ్యాపారులు నేరుగా తోట వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. తెలిపారు. గుణాత్మకమైన ఈ పంటన్న నర్సరీ

## కరువు పరిస్థితుల్లో అండగా నిలిచే సెప్టెంబర్ నెల పంటలు.. తక్కువ నీటితో ఎక్కువ లాభాలు

- తక్కువ నీటితో సాగు చేయగల పంటలు
- శనగ, పెసర, మినుములు అనుకూలం
- వర్షాభావంలో సరైన పంటల ఎంపిక కీలకం
- ఎకరాకు 7–10 క్వింటాళ్ల శనగ దిగుబడి




ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం వల్ల తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు తీవ్రంగా తగ్గాయి. ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నాయి. సెప్టెంబర్‌లో తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే అరుతడి పంటలను సాగు చేయడం ద్వారా రైతులు ఈ సంక్షోభం నుంచి బయటపడవచ్చు. భూమిలోని తేమ ఈ పంటలకు ఎంతో అనుకూలం. నిపుణుల సూచనల ప్రకారం శనగ పంట ఒక మంచి ఆప్షన్. ఎకరానికి 7 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. అయితే పందుల బెడద నుంచి రక్షణ చర్యలు తీసుకోవడం అవసరం. అలాగ పెసర, మినుము పంటల కూడా మంచి లాభాలను ఇస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. రైతులు తమ ప్రాంతంలోని నేల, వాతావరణం, మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు.